# శ్రీ ఎర్రం సత్యనారాయణ

శ్రీ ఎర్రం సత్యనారాయణ 1969 వ సంవత్సరం సెప్టెంబరు 11 వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై 1970 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు ఆ పదవిలో కొనసాగారు.

వీరు స్వాతంత్ర్య సమర యోధులు. జాతీయోద్యమంలో పాల్గొని కఠిన కారాగార శిక్షను అనుభవించారు. ఆంధ్రమహాసభలో ప్రముఖ పాత్ర వహించారు. 1951 వ సంవత్సరం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైనారు.

శ్రీ సత్యనారాయణ 1958 వ సంవత్సరం జూలై 1 తేదీ నుండి 1964 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు తిరిగి 1964 వ సంవత్సరం జూలై 1 వ తేదీ నుండి 1970 వ సంవత్సరం జూన్ 30 వరకు తెలంగాణా దక్షిణ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసన పరిషత్తు సభ్యులుగా వున్నారు.

వీరు 1958 ఆంధ్రప్రదేశ్ భూగరిష్ఠ పరిమితి బిల్లు, 1964 ఎ.పి. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్లు విశిష్ఠ సమితి సభ్యులుగా, 1962-63 సంవత్సరాల మధ్యకాలంలో అంచనాల సమితి, 1963-64 వ సంవత్సరాల మధ్యకాలంలో విశేషాధికారాల సమితి సభ్యులుగా, 1969-70 సంవత్సరాల మధ్యకాలంలో అర్జీల సమితి మరియు 1970-71 సంవత్సరాల మధ్యకాలంలో విశేషాధికారాల సమితి అధ్యక్షులుగా పనిచేసారు.

జంటనగరాల అభివృద్ధి కొరకు విశేషంగా కృషి చేసిన శ్రీ సత్యనారాయణ 1973 వ సంవత్సరం నవంబరు 11 వ తేదీన మరణించారు.